
# పేదల్లారా మేల్కోండి!

టి. షణ్ముఖరావు



అది మిట్టమధ్యాహ్నం. పట్టపగలు.

అయినప్పటికీ ఈ దేశంలో రాత్రి దొంగతనాలే కాకుండా పగటి దోపిడీలు సాగుతుంటాయి కనక, రాత్రి అనాచారాలే కాకుండా పగటి అత్యాచారాలూ కొనసాగుతుంటాయికనక, ఆవిధంగా రాత్రికీ పగటికీ చుక్కలూ, చంద్రుడు తప్ప ప్రత్యేకమైన తేడాలేమీ కనిపించవు,

అదొక టొక్కు రూట్లో డొక్కు బస్సు.

ఆ బస్సుకి ప్రభుత్వంవారు ఎలాట్ చేసిన సీట్లు నలభై.

కండక్టరుగారు ఎక్కించిన జనాభా ఎనభై పైచిలుకు.

(ప్రతి యింటికీ ముఖద్వారం కాకుండా దొడ్డిదారికూడా వుంటుందికాబట్టి ప్రభుత్వం వారి నలభై సీట్ల ఆజ్ఞని దొడ్డిదారివెంబడి కండక్టరువారు ఎనభై చెయ్యొచ్చు అని ఎవరైనా వాదిస్తే నా పూచీలేదు.)

ఆ ఎండలో ఆ బస్సు అతిప్రయాసతో వగర్చుకుంటూ మధ్య మధ్య పానీయం సేవిస్తూ, మరమ్మత్తు గావించుకుంటూ ప్రయాణిస్తోంది.

ఓ చోట రోడ్డుమీద నెలకొల్పబడ్డ పూరిపాక కాఫీ హోటల్లోంచి ఓ శాల్తీ బస్సు కడ్డంగా వొచ్చింది. (పూరిపాక కాఫీ హోటలు రోడ్డుమీదుందా? రోడ్డుప్రక్క వుందా? అని సందేహం వలదు. మన దేశంలో తార్రోడ్డు కాని ఏ రోడ్డు చూసినా మీ సందేహం నివృత్తికాగలదు.)

ఆశాల్తీ....ఆపండాపండి..బస్సాపండి" అని కేకేసింది.

బస్సాగింది.

అతికష్టంమీద ఆ శాల్తీ బస్సులో ప్రవేశించింది.

ఆ శాల్తీ పేరు పైడి భీమయ్య.

పేరుకి భీముడేగాని అతడు ఆరోగ్యానికి పెరాలిసిస్ పేషెంటు ఇంటి పేరు పైడి వారేగాని అతనింట్లో మట్టిపాత్రలు తప్పించి సిల్వరు పాత్రలుకూడా లేవు.

అతడి స్కెలెటన్ పైన మాంసంకాకుండా చర్మం మాత్రమే అతుక్కొని వుంది. తల పైన పది పుంజెల వెంట్రుకలకి మాత్రమే చోటుంది. చేతిలో కర్రొకటుంది. నోటిలో చుటొకటి వుంది. తలపైన పాగా వుంది. కళ్ళల్లో దైన్యం వుంది. కడుపులో ఆకలి వుంది, మనసులో బాధుంది. బ్రతుకులో భయముంది.

ఇండియాలో ఏపేటా పంటలు పండు తున్నప్పటికీ అతడి ఆకలి అలాగే వుంది. ప్రతియేడూ ప్రత్తి పండుతున్నప్పటికీ అతడి ఒంటిమీద సరిగ్గా గుడ్డల్లేవు. నూనెగింజలు తయారవుతున్నప్పటికీ అతడి తలమీద నూనె చుక్కకూడా లేదు. ఎన్నో యినప్పిరువాలు నిండుగా వున్నప్పటికీ అతడి జేబులో పైసా లేదు. ఎన్నో హాస్పిటల్సున్నప్పటికీ అతడి ఆరోగ్యం బాగాలేదు. ఎన్నో స్కూళ్ళున్నప్పటికీ అతడి కొడుక్కి చదువు లేదు. ఎన్నో న్యాయ స్థానాలున్నప్పటికీ అతడి బ్రతుక్కి న్యాయం లేదు.

అతడి వృత్తి వ్యవసాయం. హాబీ చుట్ట కాల్చడం. అలవాటు మందులు తినడం. దినచర్య ఆ పూరి ప్రెసిడెంటుగారి ముందర వంగి నిల్చోడం. అతడు చెప్పిందల్లా వినడం, అర్థమయినట్లు తలాడించడం: అది మంచైనా చెడ్డయినా చేసెయ్యడం.

ఇదీ పైడి భీమయ్య జీవితం.

అతడి భార్య ప్రెసిడెంటుగార్ని మరిగి కోకలూ, రైకలూ సంపాదించుకున్నా ఆమెని కోప్పడలేక అభిమానం చంపుకున్నాడు. అతడి కొడుకు ఇంట్లోంచి పారిపోయి దొంగల్లో కలిసిపోయినా వాడ్ని వెతికి పట్టుకోలేక ప్రేమని చంపుకున్నాడు. అతని కూతురు పేరు తెలియని వాడితో తప్పటడుగు వేసి చూలాలైనంతవరకూ

(అయినప్పటికీ) ఆమెకి పెళ్ళి చెయ్యలేక సగ్గు చంపుకున్నాడు. పాపాలు పోవాలని కొబ్బరికాయలు కొట్టాడు. పుణ్యాలు రావాలని కోళ్లు కోసేడు. అయినా భగవంతుడు పక్షవాతం తెచ్చిపెట్టేడు. దాన్తో మరతడు కదల్లేకపోయేడు.

స్వామి విధేయుడైన భీమయ్యకి పక్షవాతం బాధకన్నా ప్రెసిడెంటుగారి సేవ చెయ్యలేకపోయానేఅన్న బాధ మరీ ఎక్కువై మనోవ్యాధి కూడా పట్టుకుంది.

అలాంటి పేడి భీమయ్య అతికష్టంమీద పట్నంలోని ధర్మాసుపత్రికి డబ్బు పట్టుకుని బయల్దేరేడు. ఆ డబ్బు అప్పు డబ్బు. ఆ అప్పు ప్రెసిడెంటుగారిచ్చింది. వారినుండి భీమయ్య భార్య తెచ్చింది. అదీ ప్రస్తుతం భీమయ్య జేబులో వున్న డబ్బు సంగతి.

భీమయ్య బస్సులో ఎక్కాడా? ఎక్కేడు.

టిక్కెట్టు తీసుకున్నాడా? తీసుకున్నాడు.

సీట్లో కూర్చున్నాడా? కూర్చోలేదు.

ఎందుకు?

బస్ చాలా రద్దీగా ఉంది.

భీమయ్య నిల్చోలేడు.

కండక్టరు కూర్చోనివ్వడు.

పేషెంటని కనికరించిఎవడూసీటివ్వడు.

బాధ! కాలు వంగదు. చెయ్యి కదలదు. నరాలు పీకేస్తున్నాయి.

అయ్యా! ఒక సీటివ్వండి.

ముగ్గురు సీట్లో కనీసం నాలుగోవాడిగా.

ఇద్దరి సీట్లో కనీసం మూడోవాడిగా,

ఒక్కడి సీట్లో కనీసం రెండో వాడిగా,

బాబూ! ఒక్కటే సుమా! సీటివ్వండి.

అర్థించాడు, ప్రార్థించాడు.

"షో పొమ్మన్నారు."

"మేమేం గాల్లేక చస్తున్నా"మన్నారు.

'నువ్వెప్పుడైనా బస్సెక్కావా?'అన్నారు.

భీమయ్య నిరాశ చేసుకున్నాడు.

ఓచోట డబుల్‌సీట్లో యిద్దరు. యిద్దరే యిద్దరు. అదీ సింగిల్‌పన్నా మనుషులు కూర్చున్నారు.

ప్రత్యేకంగా వార్ని అడిగేడు. బ్రతిమాలాడు.

సీటివ్వలేదు. భీమయ్య సీటు సంపాదించలేకపోయేడు.

కాని–

అంతలో ఓసారి బస్సాగి– ఓ మీసాల పెద్దమనిషి బస్సులో ప్రవేశించి మళ్ళీబస్సు కదిలిపోవడం– జరిగేయి.

ఆ పెద్దమనిషి సిల్కు లాల్చీ వేసేడు. గ్లాస్కో పంచె కట్టేడు. బంగారపు చైన్ వాచీ పెటాడు. చేతికి నాలుగుంగరాలు పెటేడు. నల్ల కళ్ళద్దాలు పెట్టేడు. సెంటు వాడేడు. హేరాయిల్ రాసేడు. చేతిలో కేష్‌బేగ్ పట్టేడు. ఆరోగ్యంగా వున్నాడు వేయేల. అతడు పేడి భీమయ్యకి పూర్తి వ్యతిరేకంగా వున్నాడు.

అయితే అతడికీ సీట్లేదు.


అతడూ ఆ యిద్దరి సీట్లో ఇద్దర్నీ అడిగేడు.

ఖాళీ లేదన్నారు.

మీసాల పెద్దమనిషి ఉపన్యాసం లంకించుకున్నాడు. "ఖాళీ లేదని నాకూ తెలుసు. అయినా సర్దుకోవాలి. ఎలాగో ఒకలాగ సీటివ్వాలి. తోటివాళ్ళ బాధని కొంచెం గమనించాలి. అదేకదా గాంధీగారు చెప్పింది. ఏమంటారు. మీరు టిక్కెట్టు కట్టేరు. నిజమే.... నేనూ కట్టేను.... రైటే.... అది ఇద్దరి సీటే. కరక్టే. కాని కండక్టరు సీటింగు ప్రకారం టిక్కెట్లివ్వలేదు. ఆ సంగతి ఆయన్నే అడుగుదాం.... కండక్టరూ! కండక్టరూ!"

కండక్టరు జనాన్ని తోసుకుని రాకెట్టులా వాలేడు. "బాబ్బాబు..కొంచెం.. ఇంకొంచెం సర్దుకోండి" అం ఆ ఇద్దర్నీ బ్రతిమాలి మీసాల పెద్దమనిషికి సీటు చేశేడు. ఆ సీట్లో మీసాల పెద్దమనిషి బైఠాయించేడు. బైఠాయించి ఉపన్యాసం కొనసాగించేడు.

"ఒక సీటుమీద పట్టినంతమంది కూర్చోవచ్చు. అది ఈ రోడ్డులో అన్‌రిటెన్


మీ ముఖ వర్ఛస్సుకు రక్షణ చేసుకోండి. సహజమైన మీ ముఖ విలాసము మరింత పెంపొందించుకోండి.

ఎక్‌లాట్ స్నోతో....

సహజమైన వాతావరణములో
మృదువైన ఎక్‌లాట్ టాయిలెట్ స్నోతో
మీ సుకుమారమైన ముఖ వర్ఛసును తాజాగా
ప్రకాశింపచేసుకోండి. మలినము తొలగించి
మృదువుగా, మనోహరంగా అది మిమ్ములను
వుంచుతుంది.
మేకప్‌కు కూడ ఎక్‌లాట్ స్నోను
బేస్‌గా వాడవచ్చును.

తయారీదారులు :
ది నోవా కంపెనీ,
యల్. బి. యస్. మార్గ్,
భండూప్
బొంబాయి– 400078.

# పేదల్లారా మేల్కోండి!

రూలు. ఓర్చుకోవాలి. దేశం బాగుపడాలంటే మనుషులు కష్టపడాలి, తప్పదు.... కొంచెం సర్దుకోండి నాయనా....అద్దదీ.... మీరుకూడా. భేషో- యిప్పుడు సరిపోయింది. అయితే మీరెక్కడ దిగుతారు?"

"తరవాత హాల్టింగు."

"బ్రతికించేరు, మరి తమరూ!"

"విజయనగరం."

"చాలా దూరమే.... నేనూ అక్కడికే" అని కోరకుండా ఇన్ఫర్మేషనిచ్చేసేడు....

మీసాల పెద్దమనిషి సీటు సంపాదించగలిగేడు.

ఓసారి హుందాగా కదిలిన పెద్దమనిషి ప్రక్కనే వున్న, నిల్చొని వగరుస్తున్న మన పైడి భీమయ్యా అతడివైపు జాలిగా, దీనంగా,పళ్ళు విరిగిపోయిన ముసలినక్క తన ప్రక్కనే దుమ్ములు కొరుకుతున్న పడుచు నక్కని చూసినట్టు చూసేడు.

అప్పుడు మీసాల పెద్దమనిషి జాలి ప్రదర్శించేడు.

"అయ్యో! పక్షవాతవా.... మందులు తింటున్నావా? లేకపోతే నాతో రా.... పట్నంలో డాక్టరికి చూపిస్తాను. నడివయస్సన్నా దాటినట్టులేదు. నీకెలా వొచ్చిందయ్యా పాపం" ఈ ధోరణిలో కరుణోపన్యాసం సాగించేడు.

భీమయ్యా అతని మంచితనాన్ని వెన్నెల ఫ్రీగా పంచిపెట్టిన చంద్రుడితోనూ, కోరకుండా వాసన సరఫరా చేసిన పువ్వుల్తోనూ అడక్కుండా వర్షం కురిపించిన మేఘంతోనూ పోల్చుకున్నాడు.

భీమయ్యా ఉపమానాలు పూర్తికాకముందే మరో హాల్టింగు రావడం, బస్సాగడం, మొదటున్న రెండు సన్నని శాల్తీల్లో ఒకటి దిగిపోవడం జరిగేయి.

ఇప్పుడాసీట్లో వున్నది యిద్దరే.

మీసాల పెద్దమనిషి- మరో సన్ననిశాల్తీ ఇద్దరిసీట్లో యిద్దరే

మూడోవాడిగా తను కూర్చోవచ్చు.

భీమయ్యా ఆ మాటే అన్నాడు.

మీసాల పెద్దమనిషి విజేతలా నవ్వాడు. విరాగిలా చూసేడు విసుగ్గా కదిలేడు... ససేమిరా అన్నాడు. "చూడు బాబూ యిది యిద్దరి సీటే... ముగ్గురు కూర్చోడానికి వల్లకాదు. యిద్దరికే సరిగ్గాచాలడంలేదు. నువ్వు అందులోనూ జబ్బోడివి....కూర్చోలేవు... ఇది ఇద్దరి సీటే" అని మరోమారు ఖచ్చితంగా చెప్పేసి తలతిప్పుకున్నాడు.

అపుడు భీమయ్యా ఆశ్చర్యపోయేడు. బాధ పడ్డాడు. లోలోపల మండిపడ్డాడు. "నువ్వింందాక మూడోవాడిగా కూర్చోలేదా? అలాగే నేనూను" అన్లేకపోయేడు.

అతని హుందా చూసి, హోదా చూసి, కళ్ళద్దాల్చూసి, జరీ కండువా చూసి నోరు మూసుకున్నాడు.

కానిఅతన్ని-అంటేమీసాలపెద్ద మనిషిని నక్కతోనూ, కంసుడితోనూ, కర్కోటకుడితోనూ, కసాయివాడితోనూ ఉపమించుకున్నాడు.

మొత్తానికి పైడి భీమయ్యా సీటు సంపాదించుకోలేకపోయేడు — అనడంకంటే- సీటు సంపాదించే చొరవా, కరేజీ,కన్నింగ్ నెస్ లేవనడం ఉత్తమం.

భీమయ్యా బాధపడుతూ ప్రయాణించేడు.

ప్రయాణిస్తూ బాధపడ్డాడు.

అయ్యా! అమ్మా! బాబూ! కొంచెం చోటు.... ఒక్క సీటు.... పక్షవాతం వాడ్ని.... నిలబడలేని రోగిని.... రక్షించండి.... చోటివ్వండి.... బ్రతకనివ్వండి.

* * *

కావున పై సన్నివేశాన్ని గుర్తించి గొప్పవారెల్లరూ- కాలేజీల్లో, యూనివర్సిటీల్లో, ఎలక్షన్లల్లో, ఉద్యోగాల్లో, చివరికి బస్సుల్లో. రైళ్ళలో కూడా పేద వెధవలకి సీట్లు దొరక్కుండా జాగ్రత్తపడి మీమీ గొప్పతనాల్ని కాపాడుకోండి.

అంచేత పాపం పేదల్లారా! మీరు నిద్ర మేల్కొని లోకంలో కనీసం మామూలుగా మూడు పూటలూ తింటూ, బ్రతికేందుకు సీట్లు సంపాదించుకోండి....

అందుకే ప్రభుత్వంవారూ, మీరు చిరకాలం, చిరాయువుగా వర్ధిల్లేందుకు ఏది మంచిదో, ఏది అనుకూలమైనదో, ఆ దారి త్రొక్కండి....(యిక్కడ 'పాపీ చిరాయు' అని ఎవరైనా మీకు గిట్టనివాళ్ళు యింటర్ ప్రెట్ చేస్తే నేను బాధ్యుడ్ని కాను....)

పాఠకులారా, న్యాయం మీరే నిర్ణయించండి... దేశాన్ని బాగుచెయ్యండి మేల్కోండి....

★


సెక్సు హాస్పిటల్



దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రతించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు

(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U(CEYLON) R.A.M.P

గవర్నరుపేట..మ్యూజియంరోడ్..విజయవాడ.2.(A.P.)

సెక్సు, సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు


## జోకాభి రామాయణం

"నా జీవితానికి నీవే సూర్యకాంతివి. నీవు లేనిది జీవితం ఒక కారు మబ్బుగా ఉంటుంది. నా హృదయంలో సదా నీ మందహాసాలే వర్షిస్తుంటాయి" అన్నాడొక యువకుడు.

"ఇది ప్రేమ ప్రతిపాదనా? లేక వాతావరణ వివరణా?" అంది యువతి.

—బద్దగం పాండురంగారెడ్డి & అరుణశ్రీ తెనాలి

★

కన్నయ్యగారు తన భార్యముందు అపరాధిలా మంచున్నాడు.

ఆవిడ కన్నయ్యవంక అసహ్యంగా చూస్తూ అంది.

"నువ్వు తాగుతావని తెలుసు. కాని మొత్తం బాటిల్ గడగడా పట్టించెయ్యడానికి నీకు సిగ్గు లేదూ?"

"ఏం చెయ్యను డార్లింగ్! బాటిల్ మూత డొర్లి ఎక్కడో పడిపోయింది. అందుకని మొత్తం సీసా ఖాళీ చెయ్యవలసి వచ్చింది"!

★

కన్నయ్యగారు విసుగ్గా మందుల షాపుకి వెళ్లాడు.

"అయ్యా! నాకు పది రూపాయల ఎలకల మందు ఇప్పించండి!"

ఆ షాపు యజమాని వినయంగా అడిగాడు-

"కవరులో పాక్ చేసి ఇమ్మంటారా సార్?"

"అఖ్ఖర్లేదు- ఇక్కడే తినేస్తాను"!

★

కన్నయ్యగారు ఇండియన్ ఏర్‌లైన్స్‌కి ఫోన్ చేశాడు-

"అయ్యా ఇండియానుంచి న్యూయార్కు వెళ్ళడానికి ఎంతసేపు పడుతుందో సెలవిస్తారా'

టైం టేబులువంక చూస్తూ ఎంక్వయిరీ గుమాస్తా "ఒక్క నిముషం" అన్నాడు.

"థాంక్సు" అని రిసీవరు పెట్టేశాడు కన్నయ్యగారు!

★

కన్నయ్యగారుచిత్తుగాతాగి షాపింగ్‌కి వెళ్లాడు- అక్కడ సేల్సు గరల్‌ని చూసి అన్నాడు.

"క్షమించండి, నేనేదైనా నిర్భయంగా చెప్పేస్తాను. ఇంతవరకూ మీ అంత వికారంగా వున్న స్త్రీని నేను చూడలేదు".

ఆవిడ కోపంగా అంది.

"నేనుకూడా మీఅంత త్రాగుబోతుని చూడలేదు''.

కన్నయ్యగారు శాపీగా అన్నాడు-

"అవచ్చు. కానీ నేనుపొద్దుటికల్లా మామూలు మనిషినై పోతాను!''

— పెమ్మేటి శ్రీదేవి: ధర్మాజిగూడెం